RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం 08 డిసెంబర్ 2025
quicktodaynews.com



## ప్రచారాన్ని ప్రారంభించిన షేక్. మేహారాజ్..



**తల్లాడ, నెంబర్ 7( ప్రజా ప్రతిభ )::**
తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి షేక్ మేహారాజ్ తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఆదివారం తల్లాడలో పలు దుకాణాల్లో పనిచేస్తున్న వారిని కలిసి తనకు మద్దతు తెలియజేయాలని ప్రచారం చేపట్టారు. అదేవిధంగా తల్లాడ పంచాయతిలో మూడు రోజులుగా తాగునీరు రాకపోవడంతో ప్రత్యేకంగా ట్యాంకర్ ను తెప్పించి ప్రజలకు తాగునీరు అందే విధంగా చర్యలు తీసుకున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ వాసులు పాల్గొన్నారు.ద

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి ప్రత్యేక పూజలు

**శివ్వంపేట, డిసెంబర్ 7 (క్విక్ టు డే న్యూస్):**



మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని సికింద్లాపూర్ గ్రామ శివారులో కొలువైన లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి మెదక్ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని లక్ష్మి నరసింహస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై ఉన్న దేవా లయానికి భక్తులు కాళినడకన చేరుకొని స్వామివారిని ఒడిబియ్యం, పట్టు వస్త్రాలు, తలనీలాలు సమర్పించారు. కింద దేవాలయంలో స్వామివారిని అభిషేకం, అర్చనలతో పాటు లక్ష్మీనరసింహ్మస్వామి వారి కల్యాణం, వ్రత మండపంలో సమూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి,ఆలయం పక్కన ఉన్న గుండంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.క్యూలైన్ల వద్ద భక్తులను ఎట్లాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తునం అని ఆలయాల ప్రధాన అర్చకుడు. దనుంజయ శర్మ ఈవో శశిధర్ తెలిపారు

## శ్రీ గౌరీ గోశాల ఉపాధ్యక్షుడిగా ఒర్రె కుమారస్వామి నియామకం


**పాలకుర్తి, డిసెంబర్ 7(క్విక్ టు డే న్యూస్):**



పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ గౌరీ గోశాల ఉపాధ్యక్షుడిగా ఒర్రె కుమారస్వామి నియమితులయ్యారు. గోశాల అధ్యక్షురాలు దేవగిరి విజయలక్ష్మి ఈ నియామకం గురించి ఒక ప్రకటనలో వెల్లడించారు.

## మహిళ అనుమానస్పద మృతి

**మాడుగులపల్లి, డిసెంబర్ 07 (క్విక్ టుడే న్యూస్)**



అనుమానస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన, మండలంలోని చెరువుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, తెనాలి పూజిత (శిరీష) భర్త శేఖర్ రెడ్డి. గత కొన్ని నెలల క్రితమే వివాహం జరిగినట్లు, కుటుంబ కళహల కారణంగా, మనస్థాపం చెంది. బాత్రూమ్ లలో వాడే యాసీడ్ త్రాగగా, గుర్తించి మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నల్లగొండ లోని, ప్రయివేటు ఆసుపత్రి లో చేర్చగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

## మూడు గ్రామాల సర్పంచ్ ల ఏకగ్రీవం

### గ్రామానికి 20 లక్షలు మంజూరు చేపిస్తా అన్న మంత్రి





**మాడుగులపల్లి, డిసెంబర్ 07 (క్విక్ టుడే న్యూస్)**
నల్గొండ నియోజకవర్గ పరిధిలోని, మాడుగులపల్లి మండలంలో ఉన్నటువంటి ఐదు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను, మూడు గ్రామాలలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వరుసగా చెరువుపెల్లి నుండి వద్దే సైదిరెడ్డి, దాచార నుండి బేల్లీ జానయ్య, కొత్తగూడెం నుండి గడ్డం పద్మ ప్రభాకర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తరపున పాశం రామ్ రెడ్డి మూడు గ్రామాల ఓటర్ మహాశయుల అందరికీ అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మూడు గ్రామాల అభివృద్ధికి, గ్రామానికి 20 లక్షల రూపాయల సాంక్షన్ చేపిస్తామని, మంత్రి తరపున తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాశం సంపత్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెముల నరసింహులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

### పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా మార్గం

**పాలకుర్తి డిసెంబర్ 7(క్విక్ టు డే న్యూస్ ):**
ఆదివారం గూడూరు గ్రామంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ, సమాజంలోని పేద ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించడానికి ఎర్రజెండా విధానం మాత్రమే సరైన మార్గమని అన్నారు. అందుకోసం మండలంలోని వివిధ గ్రామాల్లో సిపిఎం బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి ప్రజలు తోడ్పడాలని పిలుపునిచ్చారు.
సోమయ్య పేర్కొన్నారు, 2004లో కేంద్ర ప్రభుత్వం హాయంతో వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం, 2005లో సమాచార హక్కు చట్టం తీసుకోవడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని. అయితే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ హామీల అమలులోవిఫలమైపోతున్నాయని, కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువజనులు, గిరిజన మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నది సిపిఎం మాత్రమే అని అన్నారు.సమావేశానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య అధ్యక్షత



వహించగా, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, గడ్డి సమ్మయ్య, బెల్లి విజయ, పనికెర భాస్కర్, నాయిని శ్రీను, పనికరా రాజు, నక్క రవి తదితరులు పాల్గొన్నారు.

# శరత్ చంద్ర పవర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఫ్లాగ్ మార్చ్

**మిర్యాలగూడ, డిసెంబర్ 07 (క్విక్ టుడే న్యూస్)**



జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శరత్చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక గ్రామాలైనటువంటి, తడకమల్ల, తక్కెళ్ళపాడు, యాదగిరిపల్లి ఇతర గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి, ప్రజలు ఎటువంటి మరియు ఎవరి ప్రలోభాలకు, భయానికి లోను కాకుండా స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అవగాహన సదస్సులో ఎస్.డి.పి.ఓ రాజశేఖర్ రాజు మిర్యాలగూడ సార్, పి.ఎన్.డి ప్రసాద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.లక్ష్మయ్య, ఎస్.హెచ్.ఓ పి.ఎస్ మరియు స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 13న మెస్సి ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్



### ఉప్పల్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ సీఎం

పర్యవేక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. లియోనల్ మెస్సి ఫుట్బాల్ మ్యాచ్ కు దేశం నలుమూలల నుంచి అభిమానులు వస్తున్నందున

**ఉప్పల్, డిసెంబర్7 (క్విక్ టుడే న్యూస్):**



ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరగనున్న మెస్సి ఫ్రెండ్లీ ఫుట్బాల్ మ్యాచ్ ఏర్పాట్లను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడిషనల్ డీజీ విజయ్ కుమార్, రాచకొండ సిపి సుధీర్ బాబులతో కలిసి పర్యవేక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. లియోనల్ మెస్సి ఫుట్బాల్ మ్యాచ్ కు దేశం నలుమూలల నుంచి అభిమానులు వస్తున్నందున పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. దేశం నలుమూలల నుంచి వేలాది మంది ఫుట్బాల్ క్రీడాభిమానులు మ్యాచ్ కోసం వస్తున్న నేపథ్యంలో భద్రత, సౌకర్యం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని నిర్దేశించిన సమయం కంటే ముందే అభిమానులు స్టేడియంలోకి చేరుకొని వారి వారి సీట్లలో కూర్చోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. క్రీడా అభిమానులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను రాచకొండ సిపి సుధీర్ బాబు, పోలీస్ అధికారులు, హెచ్ సీఏ అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. మెస్సి మ్యాచ్ కోసం వచ్చి, వెళ్లే మార్గాలు, ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర విఐపి లు వచ్చి వెళ్లే మార్గాలను డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా పరిశీలించారు. మొత్తంగా హాజరవుతున్న అభిమానుల సంఖ్య, సులభంగా వచ్చి వెళ్ళేందుకు ఏర్పాటుచేసిన గేట్ల సంఖ్య, పార్కింగ్ ఫుట్బాల్ క్రీడా అభిమానుల కోసం మెట్రో, ఆర్టీసీ వంటి రవాణా సంస్థల ద్వారా ఏర్పాటు చేస్తున్న రవాణా సౌకర్యాలను ఆయన సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉప్పల్ స్టేడియంకి డిప్యూటీ సీఎం రాచకొండ సీపీతో కలిసి మెస్సి ఫ్రెండ్లీ ఫుట్బాల్ మ్యాచ్ ఏర్పాట్ల పర్యవేక్షణ ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరగనున్న మెస్సి ఫ్రెండ్లీ ఫుట్బాల్ మ్యాచ్ ఏర్పాట్లను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడిషనల్ డీజీ విజయ్ కుమార్, రాచకొండ సిపి సుధీర్ బాబులతో కలిసి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. దేశం నలుమూలల నుంచి వేలాది మంది ఫుట్బాల్ క్రీడాభిమానులు మ్యాచ్ కోసం వస్తున్న నేపథ్యంలో భద్రత, సౌకర్యం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని నిర్దేశించిన సమయం కంటే ముందే అభిమానులు స్టేడియంలోకి చేరుకొని వారి వారి సీట్లలో కూర్చోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. క్రీడా అభిమానులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను రాచకొండ సిపి సుధీర్ బాబు, పోలీస్ అధికారులు, హెచ్ సీఏ అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. మెస్సి మ్యాచ్ కోసం వచ్చి, వెళ్లే మార్గాలు, ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర విఐపి లు వచ్చి వెళ్లే మార్గాలను డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా పరిశీలించారు. మొత్తంగా హాజరవుతున్న అభిమానుల సంఖ్య, సులభంగా వచ్చి వెళ్ళేందుకు ఏర్పాటుచేసిన గేట్ల సంఖ్య, పార్కింగ్ ఫుట్బాల్ క్రీడా అభిమానుల కోసం మెట్రో, ఆర్టీసీ వంటి రవాణా సంస్థల ద్వారా ఏర్పాటు చేస్తున్న రవాణా సౌకర్యాలను ఆయన సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# ఎస్టీయూ జిల్లా అధ్యక్షునిగా రమణారెడ్డి ఎన్నిక

**అనంతపురం, డిసెంబర్ 7, (క్విక్ టుడే న్యూస్) :**
స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా రమణారెడ్డి ఎన్నికయ్యారు. ఎస్టీయూ సంఘానికి సంబంధించిన జిల్లా కార్యవర్గం ఎన్నిక ఆదివారం జరిగింది. జిల్లా అధ్యక్షునిగా రమణారెడ్డి , ప్రధాన కార్యదర్శిగా రామాంజనేయులు, ఆర్థిక కార్యదర్శిగా మల్లికార్జునలు ఏకగ్రీవంగా



ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై అనుక్షణం పోరాడుతూ , ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం పాటుపడతానని చెప్పారు.